19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 09 ఆగస్టు 2025
పేజీలు : 8

## ప్రజాస్వామ్యంలో అత్యున్నత స్ధానం రాష్ట్రపతిది

**-బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యుల్లో చేర్చాలి.**
**-స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించకపోవడంతో కేంద్ర నిధులు రావడం లేదు.**
**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 8 : ప్రజాస్వామ్యంలో అత్యున్నత స్ధానం రాష్ట్రపతిదని, బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యుల్లో చేర్చాలని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించకపోవడంతో కేంద్ర నిధులు రావడం లేదని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం కల్పనలో భాగంగా ఓబిసిలకు ప్రస్తుతం అమలు చేస్తున్న 29 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి అమలు చేయాలని శాసనసభలో బిల్లును ఆమోదించి గవర్నర్కు నివేదిస్తే, 2లో

### సేవ ద్వారానే
## రాజకీయాల్లో గుర్తింపు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 8 :** సేవ ద్వారానే రాజకీయాల్లో గుర్తింపు వస్తుందని, ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ద్వారా అండగా నిలుస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మోతె పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణ, అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 88 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.36లక్షల 66వేల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే డా. సంజయ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాలకు మెడికల్ మంజూరు చేయించుకొని మొదటగా అనుమతులు తీసుకున్నామని, మెడికల్ కాలేజి అభివృద్ధి పనులకు రూ.20 కోట్ల నిథులను సీఎం రేవంత్రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంజూరు చేశారన్నారు. జగిత్యాలలో రూ.203 కోట్లతో నూతన ఆస్పత్రి మంజూరు అయిందని, ఆస్పత్రిని మంజూరు చేసిన సీఎం రేవంత్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో సొంతింటి కల సాకారం అవుతుందని, నూకపల్లిలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు నిధుల మంజూరుతో లబ్దిచేకూరుతుందన్నారు. అభివృద్ధి విషయంలో అందరు కలసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ ఏఎంసి చైర్మన్లుదామోదర్ రావు, నక్కల రాధ రవీందర్ రెడ్డి, నాయకులు బాలె శంకర్, గోలి శ్రీనివాస్, దుమాల రాజ్కుమార్, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్గా తెలంగాణ

**-ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి**
**-రాష్ట్రంలో "తోషిబా" రూ.347 కోట్ల పెట్టుబడి**
**-రూ.177 కోట్లతో ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ**
**-రూ.65 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్**
**-ఫెసిలిటీ ఫర్ సీ ఆర్ జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్**
**-రూ.105 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సర్జ్ అరెస్టేర్ యూనిట్**
**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 8:** తెలంగాణను గ్లోబల్లి మాన్యుఫాక్చరింగ్ హబ్ గా మార్చేందుకు మా ప్రభుత్వంలిప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా రుద్రారం లోని తోషిబా ట్రాన్స్ మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణంలో రూ.347 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీఆర్జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్, సర్జ్ అరెస్టేర్ యూనిట్లను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. "ఆనతి కాలంలోనే తెలంగాణ తయారీ రంగంలో దేశానికి దిక్సూచిగా మారింది. 2024 -25 లో ఇండస్ట్రియల్ అవుట్ పుట్ రూ.2.77 లక్షల కోట్లు. ఇందులో 48 శాతం వాటా తయారీ రంగానిదే. 9 నెలల్లోనే రూ.లక్ష కోట్ల విలువైన మార్చండైజ్ ఎక్స్ పోర్ట్స్ రాష్ట్రం నుంచి జరిగాయి. జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ" అని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

**2040 నాటికి దేశీయ విద్యుత్ డిమాండ్ రెట్టింపు...**

"2040 నాటికి దేశీయ విద్యుత్ డిమాండ్ రెట్టింపు అవుతుందని ఆర్థిక సర్వే(2024 - 25) లెక్క తేల్చింది. ఈ డిమాండ్ ను అందిపుచ్చుకొని రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకొచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. తెలంగాణ ను రెన్యువబుల్స్ ఇంజిన్ ఆఫ్ ఇండియా గా మార్చాలనే సంకల్పంతో క్లీన్ %ం% గ్రీన్ ఎనర్జీ పాలసీ - 2025 ను తీసుకొచ్చాం. ఇప్పటికే క్లీన్ ఎనర్జీలో రూ.29వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగాం. 2030 నాటికి న్యూ రెన్యువబుల్ కెపాసిటీని 20వేల మెగా వాట్లకు పెంచేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం" అని చెప్పారు.

**ప్రత్యేకంగా గ్రీన్ ఎనర్జీ ఎక్విప్ మెంట్ జోన్లు...**

"బ్యాటరీలు, పవం 2లో

### అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో
## ఘనంగా వరలక్ష్మి వ్రతం.. రాఖీ వేడుకలు




**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఆగస్టు 08** రాఖీ పండుగ ద్వారా సోదర భావాన్ని పెంపొందించవచ్చని మరియు సమాజంలో శాంతి వాతావరణాన్ని నెలకొల్పవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పలు అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వేడుకగా ఏర్పాటు చేసినటువంటి ముందస్తు రాఖీ పౌర్ణమి %ం% వరలక్ష్మి శుక్రవారం వేడుకలకు వారు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ పండుగకు ఎటువంటి మతం లేదని ఈ పండుగను అన్ని మతాలవారు మతసామరస్యాన్ని చాటే విధంగా ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. ఈ పండుగ ద్వారా సోదరీమణులు వారి సోదరులకు పట్ల ప్రేమ ఆప్యాయతను ప్రదర్శించడమే కాకుండా వారి మధ్య ఉన్నటువంటి బంధుత్వాన్ని దృఢంగా చేస్తారని వారు చెప్పారు. దేశవ్యాప్తంగా ఈ పండుగను చాలా గొప్పగా వేడుకగా నిర్వహించుకుంటారని హిందూ సంప్రదాయంలో ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదని వారు గుర్తు చేశారు. వరలక్ష్మి శుక్రవారం మహిళలకు చాలా ప్రత్యేకమైనటువంటి పండుగని ఈ పండగ పూట లక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూజ కార్యక్రమాలను చేస్తారని మరియు ఈరోజు లక్ష్మీ అమ్మవారికి పూజ చేసిన వారికి సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలతో సిద్ధిస్తాయని వారు తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సంస్కృతిక కార్యక్రమాలు చాలా ఆకర్షించాయి. ప్రాంగణంలో విద్యార్థులు రాఖీ పౌర్ణమి వేడుకలను చాలా వేడుకగా సంప్రదాయ రీతిలో జరుపుకున్నారు మరియు అన్నదమ్ములు అక్క చెల్లెలు ఒకరికొకరు ప్రేమ ఆప్యాయతతో వేడుకను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

### జన విముక్తి కోసం
## పరితపించిన యోధుడు గద్దర్



### గద్దర్ ద్వితీయ వర్ధంతి సభలో వక్తలు

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 8 :** అణచివేతకు గురైన జనాన్ని విముక్తి చేసేందుకు పోరాటం చేసిన ధీశాలి గద్దర్ అని పలువురు వక్తలు కొనియాడారు. హుజూరాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం గద్దర్ ద్వితీయ వర్ధంతి సభ జరిగింది. ఈ కార్యక్రమానికి గద్దర్ కుమార్తె విమల తో పాటు పలువురు ప్రజా సంఘాల నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. నాడు గ్రామాల్లో తండాల్లో సామాన్య నిరుపేద జనం ఎంతో అణచివేతకు గురయ్యారని గుర్తు చేశారు. వారిని అడవి బాట పట్టి తన పాటలతో ఆటలతో గద్దర్ చైతన్యం చేసి ఉద్యమించారని కొనియాడారు. గద్దర్ గళం రాజకీయ చైతన్యం తీసుకువచ్చిందని అన్నారు. గద్దర్ కృషివల్లే నేడు 2లో

### హుజురాబాద్.. అల్ఫోర్స్ లో..

## ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 8 :** హుజురాబాద్ పట్టణం లోని అల్ఫోర్స్ జీనియస్ స్కూల్ లో శుక్రవారం ముందస్తు రక్షాబంధన్ పండుగను, వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టి సోదర, సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమ, పరస్పర రక్షణ భావాన్ని చాటిచెప్పారు. అలాగే వరలక్ష్మీ వ్రతం సందర్భంగా బాలికలు సాంప్రదాయ వస్త్రధారణలో లక్ష్మి ,అమ్మవారి వేషధారణలో పాల్గొని పూజా కార్యక్రమాలు చేశారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగించేలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాఖీ పండుగని తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని, పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల్లో సోదరి సోదర భావం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో అత్యున్నత స్థానం రాష్ట్రపతిది

**మొదటి పేజీ తరువాయి...**గవర్నర్ రాష్ట్రపతికి పంపి 4 నెలలు గడుస్తున్నా నిర్ణయం తీసుకోవడం లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ లోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, స్థానిక సంస్థల ఎన్నికల జాప్యంతో కేంద్రం నుండి వచ్చే రూ.1500 కోట్ల నిధులు నష్టపోయే ప్రమాదముందన్నారు. 50 శాతం సీలింగ్ తొలగించేలా సీఎం రేవంత్రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయాలని సంకల్పించి ఆర్డినెన్స్ జారీకి నివేదించగా గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రపతిని కలువడానికి సమయం కోరగా సమయం ఇవ్వలేదన్నారు. భారత ప్రజాస్వామ్య విధానాన్ని ప్రపంచం హర్షిస్తుందని, సామాజిక న్యాయం కల్పనలో సీఎం రాష్ట్రపతిని కలిసేందుకు ప్రయత్నిస్తే రాష్ట్రపతి సమయం ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. బిజెపి నాయకులు సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని, ముస్లింలకు ప్రత్యేకంగా రిజర్వేషన్ అమలు కావడం లేదని బిజెపి నాయకులు గమనించాలని హితవు పలికారు. ప్రత్యేక పరిస్థితుల్లో 50 శాతం రిజర్వేషన్లు మించవచ్చని స్పష్టంగా పేర్కొనప్పటికి బిసి బిల్లును ఆమోదించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చి బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, జున్ను రాజేందర్, గాజెంగి నందయ్య, ముకస్సర్ అలీ నేహాల్, భీరం రాజేష్, గుండా మధు, అద్నాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జన విముక్తి కోసం

## పరితపించిన యోధుడు గద్దర్

**మొదటి పేజీ తరువాయి...**సామాన్యులు కూడా ప్రభుత్వాలను ప్రజాప్రతినిధులను ప్రశ్నించే గొంతుకలవుతున్నారని అన్నారు. గద్దర్ ఒక వ్యక్తి కాదని సమాజాన్ని మార్చిన శక్తి అని అన్నారు. సామాన్య జనం కోసం ఆయన నిరంతరం తుది శ్వాస విడిచే వరకు పోరాడారని గుర్తు చేసుకున్నారు. తన దేహంలోకి బుల్లెట్లు చొచ్చుకు వెళ్లిన ఆయన అధైర్య పడలేదని.. ప్రాణహాని ఉన్న లెక్క చేయలేదని.. ఆయన పాట ఇప్పటికీ జనంలో ప్రజల గుండెల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటుందని అన్నారు. ఆయన ఎంతోమంది గద్దర్లను తయారు చేశారని.. ఎంతో అణచివేతను ఎదుర్కొన్నాడని.. ప్రజా గొంతుకై ప్రశ్నించాడని అన్నారు. హుజురాబాద్ ప్రాంతంతో గద్దర్ కు ఎంతో అవినాభావ సంబంధం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పాటలను, పోరాటాన్ని స్మరించుకున్నారు. గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# గంజాయి వద్దు.. ఆరోగ్యం ముద్దు!

### -హుజురాబాద్ లో సామాజిక కార్యకర్త వేణుగోపాల్ ప్రచారం




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 8:** గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు అంటూ హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ శుక్రవారం పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. "గంజాయి వద్దు ఆరోగ్యం వద్దు" అనే బోర్డును తన మెడలో వేసుకుని సబ్ రిజిస్టర్ ఆఫీసు, ఎస్సార్ ఆసుపత్రి ఏరియా, భరత్ పంప్ ఏరియా, సిరసపల్లి క్రాస్ రోడ్ తదితర ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నలుబాల వేణుగోపాల్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అన్నారు. తల్లిదండ్రులు కష్టపడి విద్యార్థులను చదివిస్తున్నారని.. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు పక్కదారి పట్టవద్దని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థులను గమనించాలని.. ఒకవేళ ఏవైనా లక్షణాలు కనిపిస్తే వారికి కౌన్సెలింగ్ ఇప్పించాలని కోరారు. బానిసలైన విద్యార్థులను డి అడిక్షన్ సెంటర్లలో చికిత్స ఇప్పించాలని కోరారు. విద్యార్థులను నిరంతరం గమనించడం తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు. కళాశాలలో కూడా విద్యార్థులను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కోరారు. డ్రగ్స్, గంజాయి ఇతర నిషేధిత మత్తు పదార్థాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని కోరారు. డ్రగ్స్, గంజాయి ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రంలోకి రాకుండా సమూలంగా అరికట్టాలన్నారు. డ్రగ్స్, నిషేధిత మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, అందుకు అనుగుణంగా ఇటీవల ఉక్కు పాదం మోపుతోందని గుర్తు చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడే వైద్య విద్యను అభ్యసిస్తున్న మెడికోలు గంజాయి మత్తులో తూలుతూ గంజాయినీ సేవించడం ఎంతో బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో క్రమక్రమంగా గంజాయి వినియోగం ఇటీవల పెరుగుతున్నట్లు మీడియా ద్వారా తెలుస్తుందని ఇప్పటికైనా పోలీస్ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను నిలపాలని వేణుగోపాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి రమేష్, మడుగు రమేష్, కారంకంటి రవీందర్, ఆదిమూలము అజయ్, కొల్లూరి ఆనంద్, పరకాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా వరలక్ష్మి , సంతోషమాత వ్రతాలు







**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగస్టు 08 :** ఎల్లారెడ్డిపేట మండలంలో శ్రావణ శుక్రవారం మహాలక్ష్మి సంతోషి మాత వ్రతాలు కన్నుల పండుగ గా జరిగాయి, శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు తమ తమ ఇళ్లల్లో మహాలక్ష్మి అమ్మవారిని రంగురంగుల పూలతో పట్టు వస్త్రాలతో అలంకరించి తీపి వంటలు పిండి వంటలు సిరా ప్రసాదం పులిహోర నైవిద్యాన్ని సమర్పించుకున్నారు , వ్రతాలను నిర్వహించి ఉపవాస దీక్షలు చేపట్టారు ఈ సందర్భంగా మహిళలు తమ తమ ఇళ్లకు ఉపవాస దీక్షలో ఉన్న మహిళలను ఆహ్వానించి ప్రతి మహిళలను అమ్మవారిగా కొలుస్తూ కాళ్లకు పసుపు రాసి నుదుట బొట్టు పెట్టి పాదాభివందనం చేస్తూ వైనం నీకు ఇస్తినమ్మ వైనం నేను తీసుకుంటినమ్మా అంటూ కులాలకు అతితంగా చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరినొకరు గౌరవించుకొని వైనాలను ఇచ్చి పుచ్చుకున్నారు,రాచర్ల గొల్లపల్లి లోని శ్రీ గీతా మందిరంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ శ్రీ రాచర్ల రఘురావ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు పాలెపు రవీందర్ శర్మ లు మహాలక్ష్మి, సంతోషిమాత వ్రతాల సందర్భంగా అభిషేకం ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు, అనంతరం భక్తకోటికి తీర్థప్రసాద వితరణ చేశారు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గీత మందిరం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు,

# గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా తెలంగాణ

**మొదటి పేజీ తరువాయి...**
కాంపోనెంట్స్, స్మార్ట్ గ్రిడ్స్ తదితర రంగాల్లో తోషిబా లాంటి దిగ్గజ సంస్థలను తెలంగాణాకు ఆహ్వానించేందుకు ప్రత్యేకంగా గ్రీన్ ఎనర్జీ ఎక్విప్ మెంట్ జోన్లు ఏర్పాటు చేయబోతున్నాం. స్మార్ట్ ఎనర్జీ సొల్యూషన్స్ కోసం తోషిబా – తెలంగాణ ఆర్ అండ్ డీ హబ్ కు శ్రీకారం చుట్టబోతున్నాం. క్లీన్ టెక్, సెమీ కండక్టర్స్, రోబోటిక్స్, అడ్వాన్స్ మాన్యుఫాక్చరింగ్ లో పెట్టుబడులకు తెలంగాణలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ వేదిక ద్వారా జపాన్ కంపెనీలను రాష్ట్ర ప్రభుత్వం తరఫున సాదరంగా ఆహ్వానిస్తున్నా" అని అన్నారు.

దుష్ప్రచారానికి ధీటైన సమాధానం తోషిబా...
"కొత్త పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చి మన యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో నే అంతర్జాతీయ, జాతీయ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటున్నాం. కానీ.. కొందరు కావాలని పని గట్టుకొని వాటిని ఉత్తుత్తి ఎంవోయూలు అంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారు.
ఈ విమర్శలకు ఈరోజు మేం కాదు, తోషిబా కంపెనీనే మీకు ధీటైన సమాధానం ఇస్తుంది. ఈ ఏప్రిల్ లో జపాన్ పర్యటనలో రూ. 562 కోట్ల పెట్టుబడులకు సంబంధించి తోషిబా కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుంది.
బుల్లెట్ ట్రైన్ స్పీడ్ తో ఈరోజు రూ.177 కోట్లతో ఏర్పాటు చేయబోయే ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ నిర్వహించుకున్నాం. రూ.65 కోట్లతో ఏర్పాటు చేసిన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీ ఆర్ జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్, రూ.105 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సర్జ్ అరెస్టేర్ ను ప్రారంభించుకున్నాం. ఈ పెట్టుబడులతో ఎనర్జీ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకట స్వామి, ఐటీ శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, జపాన్ ఎంబసీ ఎకనామిక్ డెవలప్మెంట్ మంత్రి క్యా కో హెూకుగా తోషిబా కార్పొరేషన్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ హిరోషి కనేత సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు.

## యూరియా కావాలంటే క్యూ కట్టాల్సిందే...!

### -పకడ్బందీగా పంపిణీ చేస్తున్న నిర్వహాకులు
### -అవసరం మేరకే తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారుల సూచనలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (08):** రైతులు తమ వ్యవసాయ క్షేత్రంలో వేసిన మొక్కజొన్న, వరి, సోయాబీన్ తదితర పంటలకు ఉపయోగించే యూరియా కావాలంటే క్యూ కట్టవలసిన పరిస్థితి ఉంది. విచ్చలవిడిగా ఎరువులను వినియోగించ వద్దనే అలోచనతో పకడ్బందీగా ఆలోచనతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవసరం ఉన్న మేరకే యూరియా తీసుకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా ముందస్తు సూచనలు రైతులకు ఇస్తు సహకారసంఘులు, అగ్రోస్,డిసియం ఎస్ , పి ,ఓ యూరియా పంపిణీ జరుగుతుంది.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకీర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్,ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ ,ఎర్రాపుర్ గ్రామలలో రైతులు వేసిన మెక్కజోన్న, వరి,సోయభిన్ తదితర పంటలకు యూరియా ను తిసుకువటం కోసం యూరియా రాగనే అదికారుల సచనల మేరకు రైతులు సంబదిత కేంద్ర లలో పాసు పుస్తాకం జిరాక్స్ లతో క్యు లు కట్టీ మరి యూరియా ను తిసుకుంటున్నారు.పంపిణీ లో ఎలాంటి అవకతవకలు లేకుండా రైతులకు అందీస్తున్నమని,మండలం లో ఇప్పటికీ వరు 17 వందల మెట్రిక్ టన్నుల యురియ రైతులకు అందిచన్నట్లు ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ తెలిపారు.

## స్వఛ్ఛత బంధన్... స్వఛ్ఛ రాఖీ

### -కోరుట్ల పట్టణంలో విద్యార్థులు, మెప్మా సిబ్బంది కలసి వినూత్నంగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన



**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఆగస్టు 08 :** తెలంగాణ ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా శు క్రవారం కోరుట్ల పట్టణం కల్లూరు రోడ్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, కేరళ హై స్కూల్ విద్యార్థులు, మెప్మా సిబ్బంది ఒక వినూత్న కార్యక్రమం చేపట్టారు.వారు పాఠశాల పరిసర ప్రాంతాలలోని దుకాణాలకు వెళ్లి దుకాణదారులకు స్వచ్ఛతకు సంకేతంగా "స్వచ్ఛ రాఖీలు" కట్టి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని, అలాగే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అప్పగించాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు.దీనితో పాటు, దుకాణదారులు స్వచ్ఛత ప్రమాణాలు పాటించేందుకు వాగ్దానాలు చేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు సిబ్బంది మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, డీఈ సురేష్, అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్ కు కూడా స్వచ్ఛ రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో పూర్తిస్థాయిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేస్తాం. ప్రతి ఒక్కరు తమ వ్యాపారాలకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే జరిమానాలు విధించబడతాయి అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ప్రజల మధ్య స్వచ్ఛతపై చైతన్యం పెంపొందించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరిది కీలక పాత్ర అని మరోసారి రుజువైంది ఈ కార్యక్రమంలో కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ భారీ, మున్సిపల్ సిబ్బంది మోప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలనపై సమన్వయ కమిటీ సమావేశం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (08):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ హరీష్ కుమార్, తహసిల్దార్ వరప్రసాద్ సమక్షంలో గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం కార్యక్రమము పై సంబంధిత శాఖల మండల స్థాయి అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ వరప్రసాద్ మాట్లాడుతూ అగష్టు 11 న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ఉంటుందని మండలంలోని 1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేస్తారని దానికి సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.అనతరం డాక్టర్ హరీష్ కుమార్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం కార్యక్రమం దీని ప్రాముఖ్యతను వివరిస్తూ అర్హులైన 1 - 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు మరియు కౌమారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని, గ్రామాలలోని అంగన్వాడి కేంద్రంలో ఒకటి నుండి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మరియు డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు అంగన్వాడి టీచర్ లు ఆల్బెండజోల్ మాత్రలు ఇస్తారని అలాగే అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో, జూనియర్ కళాశాల, కేజీబీవీ, మోడల్ స్కూల్ మొదలైన వాటిలో వారి సంబంధిత ప్రధానోపాధ్యాయులు,ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని ఆశాలు , ఏ ఎన్ ఎం లు సహాయకారిగా ఉంటారని అన్ని గ్రామాలలో సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి ఒక్కరికి అల్బెండజోల్ మాత్రలు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ విజయభాస్కర్, మండల విద్యాధికారి , అంగన్వాడి సూపర్వైజర్ శోభరాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆధికారులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థినులు



**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఆగస్టు 08,:** కోరుట్ల పట్టణంలోని కేరళ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థినులు ముందస్తు రాఖీ పౌర్ణమి సందర్భంగా ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులను కలిసి రాఖీలు కట్టి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులు ముందుగా ఆర్డీఓ జివాకర్ రెడ్డి, తహశీల్దార్ కృష్ణ చైతన్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ లను కలిసి రాఖీలు కట్టి, అక్కా-చెల్లెళ్ళ ప్రేమకు ప్రతీక అయిన రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ. బారీ, ఛైర్మన్ ఎం.ఏ. హదీ, ప్రిన్సిపాల్ సెలెన్ బారో, పదవ తరగతి విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక విలువలు, సన్మాన సంస్కృతి పెంపొందుతాయని పాఠశాల బోధకులు, అధికారులు అభిప్రాయ పడ్డారు. విద్యార్థి నుల చొరవను అధికారులు ప్రశంసించారు.

## స్వర్ణకార సంఘ ఎన్నికలు అధ్యక్షునిగ ఇందూరి ప్రసాద్



**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఆగస్టు 08,:** కోరుట్ల పట్టణంలోని స్వర్ణకార సంఘం ఎన్నికల తుది ఫలితాలు ప్రకటించిన ఎలక్షన్స్ అధికారులు బాజోజి శ్రీనివాస్,తునికి సుధీర్,తునికి వేణు, మండలోజు రామచంద్రం, మండలోజు నరేందర్, స్వర్ణకార సంఘ రాష్ట్ర నాయకులు పబ్బోజి లక్ష్మీనారాయణ మండలాజు రవీందర్, అధ్యక్షులుగా ఇందూరి ప్రసాద్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా శ్రీరాముల ప్రశాంత్ ఎంపిక కావడం జరిగినది ఎన్నుకోబడిన అధ్యక్షుడు ఇందూరు ప్రసాద్ మాట్లాడుతూ సంఘం పట్ల నిబద్ధతతో సమాన్యాయంగా స్వర్ణకార కుల బంధువులకు ఎలాంటి ఆపదలు ఉన్నా అన్ని వేళల్లో మీ వెన్నంటి ఉంటానని చెప్పడం జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీరాముల ప్రశాంత్ మాట్లాడుతూ సంఘం పట్ల నియమ నిబంధనలకు అనుకూలంగా కట్టుబడి ఉంటానని. మమ్మల్ని అత్యధిక మెజారిటీతో గెలిపించిన స్వర్ణకార సంఘ కుల బాంధవులు అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఇట్టి ఎన్నికలకు మాకు అన్నివేళలా అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్ర నాయకులు, పబ్బోజి లక్ష్మీనారాయణ మండలోజు, రవీందర్ తునికి భాస్కర్, బెజ్జారపు శ్రీనివాస్, ఇందూరి సత్యం, శ్రీరాముల శ్రీనివాస్, గిన్నెల శ్రీకాంత్, బెజ్జారపు రాజు, వేగ్యారపు వేంకటాద్రి, వేగ్యారపు శ్రీరాములు, శ్రీపాద నర్సయ్య, బెజ్జారపు రంజిత్, మూడవ పెల్లి శ్రీనివాస్, మండలోజు సురేష్ స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు

## వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఆగస్టు 08,:** కోరుట్ల మండలం సంగేమ్ ఏకిన్పూర్ గ్రామాల మధ్యలోవాగు పై గత ప్రభుత్వం వంతెన నిర్మాణం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి నాసి రకం నిర్మాణానికి పూనుకుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు జువ్వడి కృష్ణారావు అన్నారు గతంలో అసంపూర్తి నిర్మాణం చేయడం సమీపం లోనే అశాస్త్రీయంగా చెక్ డ్యాములు నిర్మించడం వల్ల నిర్మాణం పూర్తికాక ముందే పిల్లర్ కృంగిపోయిందని ఇక ముందు ఇలాంటివి జరగకుండా చూడా లని జువ్వడి కృష్ణారావు అన్నారుఇలాంటి అవకతవకలు జరగకుండా ఉండాలని రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం మిగిలిన పనులు పూర్తి కోసం కోటిన్నర రూపాయలు మంజూరుచేసిం దని జువ్వడి కృష్ణారావు అన్నారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కాకుండా నిజాయితీగా పని చేయాలని అధికారులను కోరారు.

## శ్రీ చైతన్య పాఠశాలలోఘనంగా ముందస్తు రక్షాబంధన్.



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 8:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ చైతన్య పాఠశాలలో రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులతో కలిసి “రక్షాబంధన్” ముందస్తు వేడుకను ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి,సంప్రదాయాల్లో ఒక భాగమని,అన్నాచెల్లెళ్ళఆత్మీయ అనుబందానికి ప్రతీకగా ఈరాఖీ పండుగను ప్రతియేట అత్యంత ఘనంగా నిర్వహించు కోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులుచిన్నప్పటినుండే ఈ పండుగ ప్రాశస్థాన్ని తెలుసుకునేల పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు సోదరసోదరి బావం పెంపొందేలా రాఖీలు దరింపజేసి స్వీట్లనుపంచుకొన్నారు. అనంత రం ఆర్ ఎస్ ఎస్ సభ్యులు పాఠ శాలలోవిద్యార్థులకు,ఉపాధ్యాయులకు రక్షాబంధన్ గావించి నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష మనం ఇద్దరం దేశానికి రక్షగా ఉండాలంటూ నినదించారు. పాఠశాలలో విద్యార్థులు స్వయంగా తయారుచేసి ప్రదర్శించిన రాఖీలు పలువు రిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్ర మంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు ధర్మాజీ గంగారం,గట్ల రాజేందర్, తోపాటు వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు రాజేష్,శ్రావణి, శిరీష, వనిత, మానస, కార్తిక, స్వప్న, సువర్ణ,శిరీష, నవ్య, అనూష, సాహితీ,అంజలి, మంజు భార్గవి,సమత, రజిత, మమత, కళ్యాణి, సంధ్య, రజిత, వనజ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం



**చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 8 :** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని జగిత్యాల ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం అన్నారు.శుక్రవారం బీర్పూర్ మండలంలోని కొల్వాయి సబ్స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫీడర్ బ్రేకరు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ గతంలో తుంగూరు, కందెనకుంట గ్రామాలకు ఒకే ఫీడర్ ఉండేదని, దీంతో కొంత విద్యుత్ అంతరాయం ఏర్పడేదని, విద్యుత్ అంతరాయాలను తగ్గించడానికి నూతన ఫీడర్ బ్రేకర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ గంగారాం, ఏడిఈలు హరీష్, సింధూరశర్మ, ఈఎల్పి రాజు, ఏఈ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# అష్టలక్ష్మి దేవాలయంలో కొనసాగుతున్న శ్రావణమాస వేడుకలు

### శ్రావణమాస వేడుకల్లో భాగంగా వరలక్ష్మీ వ్రతాలు



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, ఆగస్టు,08,:**ః కోరుట్ల పట్టణ ఆదర్శ్ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస వేడుకల్లో భాగంగా అమ్మవారికి వరలక్ష్మి వ్రతాలు ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్య లు మాట్లాడుతూ శ్రావణమాసం శు క్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శు క్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు ఈ పూజలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు ముఖ్యంగా మంచి భర్త కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద భూమి శిక్షణ ప్రేమ కీర్తి శాంతి సంతోషం శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం మిగిలిన లక్ష్మీ పూజల కంటే వరలక్ష్మీ పూజ శ్రేష్టమని శాస్త్ర వచనం శ్రీహరికి ఇష్టమైన పైగా విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతం చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు సర్వ మంగళ సంప్రాప్తి కోసం సకలాభీష్టాల కోసం నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు అనంతరం ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతుల తో పాటు ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ చౌటుకురి అంజయ్య పురుషోత్తం కోటగిరి మహేష్ ఇల్లెందుల వెంకట్రాములు వెంకటేశ్వరరావు చిలుక గంగాధర్ భూమయ్య చందు శ్రీనివాస్ శేఖర్ మనోహర్ సతీష్ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్య భక్తులు మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# క్యాన్సర్ బాధిత మహిళకు మానవత్వం చాటిన సీనియర్ జర్నలిస్టులు



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, ఆగస్టు 8:** రహీంపుర బాబ్రీ చౌక్ ప్రాంతానికి చెందిన ఓ నిరుపేద మహిళ క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె వైద్య ఖర్చులకు అండగా నిలుస్తూ, మానవత్వాన్ని చాటారు ఇద్దరు సీనియర్ జర్నలిస్టులు మంచి మనసున్న వ్యక్తులు ఈ మహిళకు సహాయంగా రహీంపురా బాబ్రీ చౌక్ కు చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ అబ్దుల్ మతీన్, మహమ్మద్ అబ్దుల్ ముబీన్, సమద్ కిరాణం యజమాని అబ్దుల్ హమీద్ కలిసి రూ. 15,000/- ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తం ఆమె కుటుంబ సభ్యుడైన మహమ్మద్ బషీర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పట్టణ ప్రజలు ప్రాంత వాసులు ఈ మానవతా చర్యను గణంగా అభినందించారు. సమాజంలో ఇలాంటి ఆదర్శాలు ఎంతో మందికి స్ఫూర్తినిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో పలువురు పట్టణవాసులు మాట్లాడుతూ ఇలాంటి బాధలో ఉన్న నిరుపేద కుటుంబాలకు మనం చేయు సహాయం, మన కుటుంబానికి, పిల్లలకు దేవుని ఆశీర్వాదంగా మారుతుంది అని. వారు చెప్పక ముందే వారి బాధను అర్థం చేసుకొని ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుందని ఇదే మానవతా ధర్మం అని పట్టణ వాసులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముజాహిద్, అహ్మద్ అబ్దుల్ హాఫీజ్, అఫ్సర్, మహమ్మద్ హసీబ్, మొహమ్మద్ ఖిజార్ మున్షియాత్, మహమ్మద్ మజ్, మహమ్మద్ జునేద్, ఖురేషి పాషా తదితరులు పాల్గొన్నారు

# నరికిన చెట్ల కొమ్మల తొలగించటం ఎవరిపని...?







**-ఆదమరిస్తే ప్రయాణికులకు ముప్పే**

**-నాటటం ఉపాధి కూలీల పని,నరకటం విద్యుత్ శాఖ పని,మరి తొలగించటం ఎవరి పని..?**

**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (08) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సవత్సరం హరితహారం కార్యక్రమం నిర్వహిస్తుంది. గత కొన్ని సవత్సరాల క్రితం చేపట్టిన పర్యావరణ పరిరక్షణ రక్షణ కార్యక్రమంలో భాగంగా హరితహారం కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటారు. అవి ఏపుగా పెరిగి విధ్యుత్ స్దంబల క్రింద ఉడటం తో విద్యుత్ శాఖ అధికారులు బుధవారం గోదురు, తిమ్మాపూర్, తిమ్మపుర్ తండ,ఫకీర్ కోండాపూర్, యామపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్ గ్రామాలకు విద్యుత్ తొలగించి వైర్ల కింద ఉన్న మొక్కల కొమ్మలను తీసివేశారు. కాని నరి వేసిన కోమ్మలను ఎక్కడి కక్కడ వదిలివే యడంతో రోడ్ల పైన వాహన చోద కులకు తీవ్ర ఇక్కట్లను కలిగిస్తున్నాయి. రాత్రి వేళల్లో ఆదమర్చి వస్తే ప్రమాదం జరిగేలా ఉంది. నాటడం ఉపాధి హామీ కూలీల పని, నరకటం విద్యుత్ శాఖ పని, మరి తొలగించడం ఎవరి పని అని ఆయా గ్రామాల వాహన చోదకులు పలు శాఖల అధికారులను ప్రశ్నిస్తున్నారు.

# నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 8:** ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు.శుక్రవారం రాయికల్ పట్టణంలోని 10,12వ వార్డులో, మండలంలోని కొత్తపేట్,వీరాపూర్ గ్రామంలో ఎంపీడీవో చిరంజీవి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్థానిక మున్సిపల్ వార్డు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించి ఇంటి నిర్మాణం చేపట్టేలా సూచనలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి,మున్సిపల్ వార్డు అధికారులు రజాక్,గంగారెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాపురపు నరసయ్య,మచ్చ శేఖర్, బాపురపు రాజీవ్,కొత్తపెల్లి గోపాల్,కడకుంట్ల నరేష్,బత్తిని నాగరాజు, కాటిపల్లి రాజశేఖర్, చింతలపెల్లి గంగారెడ్డి,సోమ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ,నాయకులు శివ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో రక్షాబంధన్



చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 8: రాయికల్ మున్సిపల్, తహసీల్దార్, మండల పరిషత్, పోలీస్ స్టేషన్ కార్యాలయంలో పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు రక్షాబంధన్ సందర్భంగా అధికారులు, సిబ్బందికి శుక్రవారం రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్న మండల అధికారులకు సిబ్బందికి రాఖీ కట్టి మన సంస్కృతిని వ్యక్తపరిచిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్,తహసిల్దార్ ఉదయ్ కుమార్, ఎస్సై సుధీర్,ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్, డైరెక్టర్ నిఖిల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యవర్గ సభ్యునికి సన్మానం

**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 8:** మెట్ పల్లి పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో బాసెట్టి హరీష్ టియూడబ్ల్యూజే (ఐజేయూ ) జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎల్మీ రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవి దేవాలయ అధ్యక్షుడు చాడ సురేష్ కుమార్, పిప్పరి చక్రధర్, పాపట్టి అమర్నాథ్, జొన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జిఓల ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 8 :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం టిఎన్జిఓ అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్.లత మాట్లాడుతూ రక్షా బంధన్ అంటే సోదరి సోదరుల మధ్య ప్రేమానుబంధాలకు ప్రతీక అని, రక్షా బంధన్ ను అందరు సంతోషంగా గడపాలన్నారు. అనంతరం ఉద్యోగులు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూధన్, ఏవో షాదాబ్ హకీమ్, జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్, మెప్మా ఎవో శ్రీనివాస్, టిఎన్జిఓ నాయకులు సాహెద్ బాబు, రవీందర్, ఖాజీం, రవికుమార్, సుగుణాకర్, ప్రమోద్, మునీందర్, మహేష్, గణేష్,సాయిచరణ్, మమత, శైలజ, శ్రావణి, భాగ్యలక్ష్మి, నిర్మల, శ్రీలక్ష్మి, అరుణ, నారాయణ, సృజన, శంకరమ్మ, లావణ్య, భాగ్య, విజయ, రజియా, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్ కుటుంబానికి పరామర్శ



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఆగస్టు 8 :** కొడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు మాతృమూర్తి ప్రేమలత మృతి చెందగా వారి కుటుంబాన్ని శుక్రవారం మాజీ మంత్రి జీవన్రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్రెడ్డిలు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతకుముందు ప్రేమలత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట కొడిమ్యాల మండల కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## ఘనంగా మహిళలతో వరలక్ష్మి వ్రతాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 8.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో శ్రావణ మాసం పురస్కరించుకొని శుక్రవారం మహిళలు అత్యంత భక్తి శ్రద్ధల తో అందంగా లక్ష్మీ దేవి చిత్రప టాన్ని అలంకరించి ప్రత్యేకపూజ లు నిర్వహించి పిండివంటలతో నైవేద్యాలు సమర్పించారు. మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో మహిళలు వరలక్షి వ్రతాల అనంతరం ఒకరింటికి ఒకరు వెళ్లి పసుపు, కుంకుమల తో పాటు వాయినాలను ఇచ్చి పుచ్చుకొని ఆశీర్వాదాలు అందుకున్నారు. వరాలనిచ్చే తల్లి వరలక్ష్మి దేవిని తమ కుటుంబాలను చల్లగా చూడా లనికోరుకున్నారు.ఉదయం నుండే గ్రామాల్లో శ్రావణ శుక్ర వారం సందడి నెలకొంది. వరలక్ష్మి వ్రతం, రాఖీపౌర్ణమి వరుసగా రావడంతో బంధువు ల రాకతో ఇళ్లల్లో సందడి,భక్తుల తోఆలయాలుకిటకిటలాడాయి.

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 8 :** ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న పదాల దినేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస గ్రామానికి చెందిన పదాల దినేష్ అనే వ్యక్తి 8 వాహనాలను దొంగలించడాని, శుక్రవారం ఎస్ఐ సుప్రియ ఆధ్వర్యంలో ఎస్కేఎస్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద వాహనాల తనిఖీలు చేస్తున్న క్రమంలో దినేష్ పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా అతనిని పట్టుకొని విచారణ చేపట్టామన్నారు. అతను 8 వాహనాలను దొంగలించినట్లు ఒప్పుకున్నాడని, అతని వద్ద నుండి 8 వాహనాలను స్వాధీనం చేసుకొని రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ద్విచక్రవాహనాలను దొంగలిస్తున్న నిందితున్ని పట్టుకున్న టౌన్ సీఐ కరుణాకర్, ఎస్ఐలు సిహెచ్.రవికిరణ్, సుప్రియ, సిబ్బందిని డిఎస్పీ రఘుచందర్ అభినందించారు.

## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### -జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత



**చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 8 :** భూభారతిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అధికారులను ఆదేశించారు. శుక్రవారం బీర్పూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సకాలంలో భూ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ భూములు, సాదా బైనామాల దరఖాస్తులను పరిశీలించి రైతుల నుండి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు రాహుల్, శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ



**చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 8 :** సారంగాపూర్ మండలంలోని అర్పపల్లి గ్రామంలో శుక్రవారం పలువురు లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి భూమిపూజలో పాల్గొని లబ్దిదారులు ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో ప్రభుత్వం ఒక్క ఇళ్లు నిర్మించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే నిరుపేదల స్వంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్దిదారులు ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి కార్యదర్శిని కలిసిన వ్యాపారులు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 8:** జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన బి.శ్రీనివాస్ రావును శుక్రవారం జగిత్యాల మ్యాంగో ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ అమీన్ ఆధ్వర్యంలో వ్యాపారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈసందర్భంగా మార్కెట్లోని పలు సమస్యలను వ్యాపారులు కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా, సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని కార్యదర్శి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మ్యాంగో ట్రేడర్స్, కమిషన్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు

**-శ్రావణ మాసంలో అత్యంత పవిత్రమైనది వరలక్ష్మి శుక్రవారం**
**-అందంగా అలంకరించిన అమ్మవారి దేవాలయం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని )ఆగస్టు 8 :** శ్రావణ మాసంలో అత్యంత పవిత్రమైన రోజు శ్రావణ శుక్రవారం. మంథని పట్టణంలోని ఎంతో మహిమాన్వితం కలిగిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఉదయం 3 గంటలకు అమ్మవారి మూల విగ్రహమునకు ఫల పంచామృతాలతో అభిషేకం చేయించే కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే శ్రీ చక్రమునకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. సహస్రనామ త్రిషది నామ ఖడ్గనామ, కుంకుమార్చన అనంతరం హారతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 9:30 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమార్చన అలాగే సాయంత్రం 5 గంటలకు సామూహిక లలిత సహస్రనామ పారాయణము, రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం తొమ్మిది గంటలకు పూజా కార్యక్రమం నిర్వహించి తలయింపు సేవతో వరలక్ష్మి శుక్రవారం కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ తెలిపారు. అమ్మవారి దయ ఉంటే అన్ని అన్నీ ఉన్నట్లే అని ఆయన తెలిపారు. అనాదిగా ఎంతో విశిష్టత కలిగిన అమ్మవారిని దర్శించుకోవడానికి ఉదయం 5 గంటల నుండి భక్తుల సందడి మొదలవుతుంది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి రావడంతో ఆలయంలో పండుగ వాతావరణ నెలకొంది. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం ముందు ఉన్న పోచమ్మ తల్లి ఆలయం కూడా భక్తులతో కిటకిటలాడింది. అందుకు తగిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లోనే కాదు చట్టసభల్లో కూడా కల్పించాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని,) ఆగస్టు 8:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లోనే కాదు చట్టసభల్లో కూడా కల్పించాలని మంథని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జి డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపిస్తే ఇప్పటికీ కేంద్రం ఉలుకు పలుకు లేకుండా ఉండడం సూచనీయమని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ కు, రాష్ట్రపతికి పంపించిన దీనిపై స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. అందువల్లే తెలంగాణ కు చెందిన ప్రజాప్రతినిధులు, బీసీ నాయకులు ఢిల్లీలో ధర్నా చేసిన కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం, రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వకపో వడం యావత్తు తెలంగాణ సమాజాన్ని అ వ వ మా ని ం చి న ట్ల్ట గా నే భావించాలన్నారు. శాసనసభ ఏకగ్రీవ తీర్మానంలో పాలుపంచుకున్న బిఆర్ఎస్, బిజెపిలు ఢిల్లీలో చేసిన ధర్నాకు రాకపోగా అవహేళనగా మాట్లాడడం వారి చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగంలో కల్పించడంలో టిఆర్ఎస్కు చిత్తశుద్ధి లేదన్నారు. మంథని నియోజకవర్గంలో బీసీ నినాదం ఎత్తుకున్న బిఆర్ఎస్ నాయకులు మీ వైఖరి స్పష్టం చేయాలన్నారు. మీ నాయకత్వం మీద ఒత్తిడి తెచ్చి ఢిల్లీ లో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. బిజెపి ముస్లింలను బీసీల్లో చేర్చినట్టు కుంటి సాకులు చెబుతున్న మీరు గుజరాత్ లో, ఉత్తరప్రదేశ్ మొదలగు రాష్ట్రాల్లో ముస్లింలో ఉన్న బీసీలను గుర్తించి రిజర్వేషన్లు కల్పించలేదా అని ప్రశ్నించారు. బిజెపి ద్వందనితిని ఖండించి బిసి రిజర్వేషన్లు 42 శాతం కోసం పార్టీలకు అతీతంగా బీసీలు అంతా ఏకమై పోరాడేందుకు సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జి అన్నారు

## బాషెట్టి హరీష్ ను సన్మానించిన
### మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం



**చురకలు ప్రతినిధి మెట్ పల్లి , ఆగస్ట్ 08 :** ఇటీవల జరిగిన జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా ఏన్నికల్లో కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనసందర్భంగామెట్ పల్లి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో బాసెట్టిహరీష్ ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు మాట్లాడుతూ మా సంఘ సభ్యుడు జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఉన్నారు అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిలా ఉంటూ ప్రజాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి అధికారుల దృష్టికి తీసుకుపోయి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలి అని అన్నారు మా బాశెట్టి హరీష్ ముందు ముందు కూడా ఇంకా మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎల్మీ రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ వాసవి దేవాలయ అధ్యక్షుడు చాడ సురేష్ వాసవి గార్డెన్ అధ్యక్షుడు,కోట కిరణ్ కుమార్, పిప్పరి చక్రధర్, పాంపట్టిఅమర్నాథ్, జొన్న శ్రీనివాస్, ఎలగందుల సంతోష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## మంత్రి శ్రీధర్ బాబుకు
# రాఖీ కట్టిన మాజీ సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 8.** ఆనవాయిది తప్పకుండా 9 సంవత్సరాలుగా రాఖీ వేడుకల్లో ఆమె శ్రీధర్ బాబు వద్దకు చేరి రాఖీ కట్టడం ఆనవాయితీగా వస్తుంది. కమాన్ పూర్ మండల జూలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వైనాల అనిత ప్రస్తుత మార్కెట్ కమిటీ చైర్మన్ వై నాలా రాజు సతీమణి వైనాల అనిత రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు శుక్రవారం రాఖీ కట్టారు. ప్రతి సంవత్సరం శ్రీధర్ బాబుకు ఆమె ఆనవాయితీగా రాఖీ కట్టడం జరుగుతుంది. మంత్రి శ్రీధర్ బాబుకు స్వీట్ తినిపించి శాలువాతో సత్కరించి ఆమె రాఖీ కట్టారు. అలాగే శ్రీధర్ బాబు ఆమెను దీవించారు.

## ఎమ్మెల్యే సంక్షమంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 8:** మెట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెట్ పల్లి పట్టణానికి చెందిన యువకులు స్వచ్ఛందంగా చేరారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి చూసి మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ తో కలిసి ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వం పై కొట్లాడుతామన్నారు.

## పాత్రికేయులు కటకం ఘనేష్‌కు సన్మానం



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 8:** కోరుట్ల గణేశ నవదుర్గ మండలి నూతన అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు కటుకం గణేష్ ను శుక్రవారం కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత దేవాలయంలో జర్నలిస్ట్ మిత్రులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కటుకం గణేష్ మున్ముందు మరెన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మిట్టపెల్లి రమణ , నంద్యాడపు శ్రీనివాస్, సైదు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వెహికల్ సైలెన్సర్ లేకుండా అధిక శబ్దంతో తిరుగుతే కఠిన చర్యలే



**చురుకలు ప్రతినిధి మెట్ పల్లి ఆగస్ట్ 08 :** పట్టణ ప్రాంతంలో న్యూ బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ మధ్యలో టు వీలర్ వెహికల్ సైలెన్సర్ లేకుండా అధిక శబ్దంతో తిరుగుతున్న మైనర్ బాలుడు మరియు వెహికల్ ని స్వాధీనం చేసుకోనైనది స్వాధీనం చేసుకొని విచారణ చేసి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కి అప్పజెప్పనైనది మెట్టుపల్లి పట్టణ ప్రాంతంలో మైనర్ బాలురు వెహికల్ ఇచ్చి ఇచ్చిన తల్లిదండ్రులలంలమీద చట్టపరమైన చర్యలు తీసుకోబడును ఇంకా పట్టణ ప్రాంతంలో ఉన్న సైలెన్సర్ లేని బండ్లను కనిపించిన సమాచారం ఇచ్చినచో వారిపైన చట్టబడిన చర్యలు తీసుకోబడును.

## బీమా డబ్బులు అందజేత

**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ ఆగస్టు 08:** శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘం అలుగునూర్ సంఘం సభ్యుడైన బొల్లాడి కిషన్ రెడ్డి గారు ప్రమాదవశాత్తు చనిపోయినారు వారికి బీమా డబ్బులు రూపాయలు 2,00,000 రావడం జరిగింది వారి నామిని అయినా బొల్లాడి జ్యోతి భార్య గారికి సమితి అధ్యక్షులు మాదన వీరయ్య గారు సంఘం అధ్యక్షులు చౌదరి పరశురాములు సంఘం ఉపాధ్యక్షులు ఆగునూరి నరేష్ కుమార్ గారు పాలకవర్గం సిరిసిల్ల అంజయ్య, చల్ల లక్ష్మణ్, జాప దేవేందర్ రెడ్డి ,చల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండీ..!

**- నేత్రదాత సుందరమ్మ సంస్మరణలో వక్తల పిలుపు**
**- కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 8.** అపోహలు, అనుమానాలు వీడి మరణానంతరం నేత్రదానం చేసి, ఇద్దరికి చూపును ప్రసాధించడానికి అందరూ ముందుకు రావాలని సదా˘య ఫౌండేషన్ జాతీయ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్ పిలుపుని చ్చారు. సుల్తానాబాద్ ప్రాంతానికి చెందిన భీమవరపు సుందరమ్మ అనే వృద్ధురాలు గత నెల 28న మృతి చెందగా, కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేసి ఇద్దరికి వెలుగులు ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం మంథనిలోని శ్రీ సీతారామ సేవా సదన్ ఆవరణలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నేత్రదాతకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్ మాట్లాడుతూ... తల్లిని కోల్పోయిన విషాదంలో కూడా తల్లి నేత్రాలు దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించిన ఆమె కుమారులు భీమవరపు శ్రీనివాస్, రామక్రిష్ణ పలువురికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అన్ని దానల్లోకెళ్ల నేత్రదానం మహా పుణ్యకార్యం అని వివరించారు. నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నేత్రదాత కుటుంబ సభ్యులు, బంధువుల తోపాటు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి కే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాన్నకు ప్రేమతో కన్నీటి లేఖ

**-నాన్నా నిన్ను చివరిచూపు చూస్తానా..?**
**-మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి కూతురు స్నేహలత**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని,) ఆగస్టు 8 :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రులపల్లి వాస్తవ్యులు భారత కమ్యూనిస్టు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ పోలీస్ బ్యూరో సభ్యుడు మల్లా రాజిరెడ్డి కూతురు స్నేహలత రాసిన లేఖ శుక్రవారం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.నేను క్షేమం... యుద్ధంలో ఉన్న నీ క్షేమాన్ని కోరటం అత్యాశే అవుతుంది. నిన్ను చూసే, నీతో మనసారా మాట్లాడే అవకాశం నాకెలాగూ లేదు. కనీసం నిన్ను చివరిచూపు చూస్తానో లేదోననే ఆందోళనతో... ఈ బహిరంగలేఖ రాస్తున్నాను. మొన్న నంబాల కేశవరావు అంకుల్‌ను అనాథగా దహనం చేసిన తర్వాత కనీసం నీ పార్థివదేహాన్ని చూడగలననే ఆశ కూడా కోల్పోయాను. నీతో ఇలా సంభాషించవలసి రావటమే అతి పెద్ద విషాదం. గత సంవత్సరం జరిగిన ఒక ఎన్‌కౌంటర్‌లో నీవే మరణించావని వార్త పొక్కింది. అది నిజమో, కాదో తేల్చుకోలేక వారం పాటు బాధాతప్త హృదయంతో ఉండిపోయాం. ఎన్‌కౌంటర్ వార్త విన్నప్పుడల్లా మా ఇద్దరు పిల్లలు 'తాత ఎలా ఉంటాడమ్మా' అని అడుగుతున్నారు. సరిగ్గా నలభ్కై ఏళ్ల కిందట 'నాన్న ఎలా ఉంటాడమ్మా' అని నేను మా అమ్మని అడిగిన రోజులు నా స్మృతిపథంలోకి వచ్చాయి. కాలం చూడు ఎలా గడిచిపోయిందో. నీవు అజ్ఞాతంలోకి వెళ్లి యాభ్కై ఏళ్లు గడిచాయి. మొన్న ఎవరో అంటే విన్నాను నీవు, మల్లోజుల కోటేశ్వరరావు, గణపతి అంకుల్ మొదటితరం నాయకులని. మీ జీవితంలో మూడోవంతు ప్రజలకు అంకితం చేసారు. ఏ మనిషికైనా ఇలాంటి జీవితం అరుదుగా లభిస్తుంది. స్వాతంత్ర్య పోరాటంలో వీరుల గాథలను పుస్తకాలలో చదివాను. ఇప్పుడు స్వయంగా నా తండ్రే అలాంటి చరిత్రలో భాగమైనందుకు గర్వంగా ఉంది. నేను పుట్టేనాటికే నీవు విప్లవాన్ని ప్రేమించావని అమ్మ చెప్పింది. అంతకు మునుపే నీవు అమ్మను ప్రేమించావు. ఆమె నిన్ను, నీవు కోరుకున్న విప్లవాన్ని ప్రేమించి, పొత్తిళ్లలో ఉన్న నన్ను వదిలివేసి నీతో వచ్చింది. తల్లీ తండ్రీ ఉండి కూడా అనాథలా బతికాను.నిరాదరణ, ఈసడింపులు జీవితాన్ని వెక్కిరించాయి. దుఃఖం కట్టలు తెంచుకొని నిద్రలేని రాత్రులు నాతో సహవాసం చేశాయి. బంధువులకు భారమైనప్పుడల్లా నేను గూడులేని పక్షినే. ఆరేళ్ల వయసులో అనుకుంటాను నేనున్న చోటుకు సంవత్సరం తర్వాత ఒకరోజు అమ్మ వచ్చింది. నేను అమ్మను గుర్తుపట్టలేదు. యథాలాపంగా నా ఆటలో నేను మునిగిపోయాను. ఆమె నా దరి చేరి అక్కున చేర్చుకొని 'నేను మీ అమ్మనని' చెప్పింది. ఈ ప్రపంచంలో ఏ తల్లికి అలాంటి పరిస్థితి రాకూడదని కోరుకుంటున్నాను. ఇక ఆ తర్వాత అమ్మ కూడా నా దగ్గరకు రావటం తగ్గిపోయింది. నేను అక్షరాలు నేర్చుకుంటున్న సమయంలోనే నా బాగోగులు చూసుకుంటున్న వారిని వదిలి మరో చోటుకు పంపించారు. హాయిగా అమ్మ ఒడిలో నిద్రించవలసిన వయసు, చందమామ కథలు వినవలసిన సమయం, గోరుముద్దలు తినవలసిన కాలంలో బతుకు చితికి, కన్నీళ్లు మింగాల్సివచ్చింది. బాలకార్మికురాలి పాత్రలోకి జీవితం తర్జుమా అయింది. ఉదయాన్నే నిద్రలేచి, నా వయసుకు తగని పనులు చేసి, అప్పటికే అలసిపోయి బడికి వెళ్లేదాన్ని. కడుపునిండా తిండి, కంటి నిండా నిద్ర నాకు చాలా దూరంగా ఉండిపోయాయి. పారిపోవాలని ఉండేది కానీ గమ్యం తెలియదు. చనిపోవాలని అనిపించేది కానీ మార్గం తెలియదు. అప్పుడప్పుడు ఊళ్లోకి వచ్చే నీ సహచరులు కనుక్కునే యోగక్షేమాలే నాకు లభించే ఊరట. ఇంటర్మీడియట్ చదువుకునే రోజుల్లో డాక్టర్ కావాలని ఉండేది కానీ, నాకు సరైన దారి దొరకలేదు సరికదా దారిచూపేవాళ్లూ లేరు. అప్పుడనిపించింది. అందరిలాగా నాకు అమ్మానాన్న ఉంటే ఇష్టమైన చదువు దొరికేది కదా! అని. అంతిమంగా నావి అస్థిరమైన వానాకాలం చదువులయ్యాయి. నా ప్రమేయం లేకుండానే నేను ఉండే స్థలం, చదువు నిర్ణయం జరిగి మారుతుండేవి. అలా హైదరాబాద్ నగరానికి మారిపోయాను. లక్షలాది మంది అనాథలను, వలస కార్మికులను తన ఒడిలో చేర్చుకున్న ఈ నగరం నాకింత చోటిచ్చింది. కాస్త జీవితాన్నిచ్చింది. కొంత జ్ఞానానిచ్చింది. కొత్త స్నేహాలు, రాజకీయాలు, సామాజిక చలనాలు, ఆచరణ, అధ్యయనం నాకింత మనోధ్కైర్యాన్ని ఇచ్చాయి. ప్రపంచం అర్థమయ్యేకొద్దీ సాంత్వన లభించింది. సరిగ్గా ఈ సమయంలోనే నా జీవితాన్ని అల్లకల్లోలం చేసిన పిడుగులాంటి వార్త విన్నాను.చంటి పిల్లగా నన్ను వదిలేసిపోయిన మా అమ్మ ఎన్‌కౌంటర్ అయింది (ఆగస్టు 13, 1998). అది జరిగిన నెల రోజులకు నాకు ఆ విషయం తెలిసింది. అనాథ శవంగా మా అమ్మ మిగిలిపోయింది. ఆమెను ఎవరో ఖననం చేసారు. పిచ్చిదానిలా హైదరాబాద్ రోడ్లు పట్టి తిరిగాను. రాత్రి, పగలని తేడా లేకుండా సంచరించాను. నిద్రాహారాలు మాని దుఃఖాన్ని ఆశ్రయించాను. ఒంటరిదాన్ని అయిపోయాను. కనిపించని శత్రువుతో మౌనంగా యుద్ధం చేసాను. తండ్రి ఉండీ రాలేదు. తల్లి మరణించింది. ఈ జీవితం ఎందుకని ఎన్నిసార్లు అన్పించిందో! ఉస్మానియా యూనివర్సిటీలా కాలేజీలో సీటురావటం నా జీవితానికి చుక్కానిలా అన్పించింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం కావటం వలన మామూలు మనిషిని కాగలిగాను. కానీ నేను పెళ్లి చేసుకున్న రోజు నీవు నా పక్కన ఉంటే ఎంత బాగుండునో కదా! నీ మనుమరాలు నా కడుపులో పడినప్పుడు ఈ వార్త నీతో చెప్పాలని ఎంత ఆశపడ్డానో. అందరు స్త్రీల వలె తల్లిదండ్రుల చేతుల మీదుగా నాకు సీమంతం జరగాలని ఎన్నిసార్లు అన్పించిందో. బాలింత వాసన తీరకముందే నా బిడ్డకు నేనే స్నానం చేయించుకోవలసి వచ్చింది. నీ చేతుల్లో ఆడుకోవాలని, నీ భుజాల మీద కూర్చోవాలని, నీ వేలు పట్టి నడవాలని ఎన్నోసార్లు కోరుకున్నాను. కనీసం నా పిల్లలన్కైనా నీవు ఎత్తుకుంటే చూసి మురిసిపోవాలని భావించాను. డియర్ నాన్న, నేను కోరుకున్నవేవీ జరగలేదు, జరుగుతాయనే నమ్మకం లేదు. కానీ నీవు, నీ సహచరులు క్షేమంగా ఉండాలని, నీకు ఏ ప్రమాదం జరగకూడదని బిడ్డగా నా కోరిక. నీవు కోరుకున్న పోరాటం జయాపజయాలతో నిమిత్తం లేకుండా, విరామమెరుగని నీ ప్రయాణంలో 'మా నాన్న హీరోనే'నని నా పిల్లలకు చెప్పే రోజొకటి ఉంటుందని మాత్రం చెప్పగలను. నీవు మల్ల రాజిరెడ్డివో, మీసాల రాజన్నవో, సాయన్నవో, సంగ్రాంవో, మురళివో నాకు తెలియదు. నాకు మాత్రం బాపువే... అంటూ స్నేహలత రాసిన లేఖ సంచలనం సృష్టించింది.

## గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

**-వైరల్ ఫీవర్స్ వచ్చాయి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు వార్తకు స్పందన**




వైరల్ ఫీవర్స్ వచ్చాయి..
ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
Churakalu Telugu Daily
08 Aug 2025 - Page 2

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 08 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఏకలవ్య మాడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు,వైరల్ ఫీవర్స్ వచ్చాయి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అనే శీర్షికతో చురకలు తెలుగు దినపత్రికలో తేదీ 08-08-2025 శుక్రవారం రోజున ప్రచురితమైన వార్త కథనాన్ని స్పందించి మండల మెడికల్ ఆఫీసర్ సారియా ఆంజూమ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.63 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు ఇందులో నలుగురు విద్యార్థుల బ్లడ్ షాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపినట్లు సీజనల్గా వచ్చిన వైరల్ జ్వరం లేనని తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన పనిలేదని వైద్యాధికారి సారియా అంజూమ్ తెలిపారు.వైద్య శిబిరంలో సూపర్వైజర్ ఎన్ పద్మజ ఎంఎల్ హెచ్ పి శిల్ప హెల్త్ అసిస్టెంట్ బాబు ఏఎన్ఎంలు పాల్గొన్నారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు గురుకుల పాఠశాల కు భారీగా తరలివచ్చి తమ పిల్లలను చూసి వెళ్లారు,

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు మద్దతుగా బిజెపి నాయకులు

**-ఫోన్ ట్యాపింగ్ విచారణలో బండి సంజయ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 08 :** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ శుక్రవారం ఫోన్ ట్యాపింగ్ విచారణలో భాగంగా హాజరవుతున్న సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు మద్దతు గా హైదరాబాదుకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 8 :** ఆపిల్ కిడ్స్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు స్థానిక మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలను పాఠశాల ఆవరణలో జరపడం జరిగింది . ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కొట్టే ప్రసాద్ కు విద్యార్థినిలు రాఖీని కట్టారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు రాఖీలు కట్టించడం ఉపాధ్యాయులు చేశారు. అనంతరం విద్యార్థి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి రక్షాబంధన్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రక్ష బంధన్ అనేది అన్నాచెల్లెల యొక్క ప్రేమానురాగాలకు చిహ్నాముగా దేశమంతా జరుపుకోవడం జరుగుతుందని అదేవిధంగా సోదరుడు విజయం సాధించాలని ఉద్దేశంతో సోదరి రక్షణ కట్టించి పంపించినట్లయితే తిరిగి మళ్ళీ తన యొక్క సోదరుడు విజయంతో ఇంటికి తిరిగి రావాలని ఉద్దేశంతో ప్రతి చెల్లె అక్క అన్నదమ్ములకు రక్షణ కట్టించి పంపించడం జరుగుతుందని తెలియజేశారు. చిన్నారులు రక్షాబంధన్ కట్టుకొని ఎంతో ఆనందంతో ఉత్సాహం పొందారు.పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రత మహోత్సవం







**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (08):** శ్రావణ మాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం న్ని వరలక్ష్మీ వ్రతం గాజరుపుకోవడం అనాదిగా వస్తోన్న అనవాయితి హిందూ ఆచారం. వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య.హిందూ మతం ప్రకారం ఈ పండగవిశిష్టమైనది.వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీదేవిని కొలుస్తారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ, యామాపూర్, ఫకీర్ కొండాపూర్ ,వేములకుర్తి, బర్దిపూర్, మూలరాంపూర్ ,ఎర్దండి, కోమటి కొండాపూర్, వర్షకొండ,ఇబ్రహీంపట్నం ,అమ్మకాపేట్ ,డబ్బా, ఎర్రాపూర్, కేశాపూర్, కోజన్ కొత్తూరు గ్రామాలలో శుక్రవారం మహిళలు ఉపావసం తో వరలక్ష్మి వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ముందుగా అమ్మ వారి చిత్రపటాన్ని ,అమ్మవారి ప్రతిమలను ఏర్పాటు చేసుకొని అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసుకున్న తర్వాత అమ్మవారి ప్రతిమలకు పంచామృత అభిషేకాలను నిర్వహించి పూజలు నిర్వహించారు.అనంతరం ముత్తైదు వులకు వాయినాలను అందించి ఇచ్చిపుచ్చుకున్నారు. ప్రతి సవత్సరం ఈ ఉత్సవాన్ని ఆడంబరంగా జరుపుకుంటామని మహిళలు పేర్కొన్నారు.

**ఇస్తినమ్మ వాయినం..**
**పుచ్చుకుంటినమ్మ వాయినం...**

పొద్దున్నుండే 'మడి ఆచారాలతో' మొదలైన ఈ వరలక్ష్మీ వ్రతం రోజంతా కొనసాగుతుంది.ఆలయాలో సామూహిక కుంకుమార్చన చేసి తమ 'సౌభాగ్యం' కలకాలం విరాజిల్లాలని ఆకాంక్షిస్తూ వ్రతం చేస్తారు. అనంతరం ఐదుగురు ముత్తైదువులకు తమలపాకులు,వక్కపొడి, అరటిపండు, కనుము, గాజులు, పసుపు, కుంకుమలు అందించి'ఇస్తినమ్మ వాయినం' అంటే.. 'పుచ్చుకుంటినమ్మ వాయినం' అని పరస్పరం ఈ వాయినాలు అందించుకోవడం ఈ వ్రతం ప్రత్యేకత.దీంతో ఈ వరలక్ష్మీ వ్రతం ముగుస్తుంది.

**వరలక్ష్మీ వ్రత కథ ఇదీ...**

స్కంద పురాణంలో పరమేశ్వరుడు వర లక్ష్మీ వ్రతం గురించి పార్వతీదేవికి వివరించిన వైనం ఉంది. లోకంలో స్త్రీలు సకల ఐశ్వర్యాలనూ, పుత్రపౌత్రాదులనూ పొందేందుకు వీలుగా ఏదైనా ఓ వ్రతాన్ని సూచించమని పార్వతీదేవి ఆది దేవుణ్ని కోరుతుంది. అప్పుడు శంకరుడు, గిరిజకు వరలక్ష్మివ్రత మహాత్మ్యాన్ని వివరించాడని చెబుతారు. అదేసందర్భంలో శివుడు ఆమెకు చారుమతీదేవి వృత్తాంతాన్ని తెలియజేశాడంటారు. భర్త పట్ల ఆదరణనీ, అత్తమామల పట్ల గౌరవాన్నీ ప్రకటిస్తూచారుమతి ఉత్తమ ఇల్లాలుగా తన బాధ్యతల్ని నిర్వహిస్తూ ఉండేది. మహాలక్ష్మీదేవి పట్ల ఎంతో భక్తిశ్రద్ధలు కలిగిన చారుమతి, అమ్మవార్ని త్రికరణ శుద్ధిగా పూజిస్తుండేది. ఆ మహా పతివ్రత పట్ల వరలక్ష్మీదేవికి అనుగ్రహం కలిగి, స్వప్నంలో ఆమెకు సాక్షాత్కరిస్తుంది. శ్రావణ శుక్ల పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారాన తనను ఆరాధిస్తే కోరిన వరాలన్నీ ఇస్తానని ఆమెకు దేవదేవి అభయమిస్తుంది. అమ్మ ఆదేశానుసారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి చారుమతి సమస్త సిరి సంపదల్ని అందుకుందని ఈశ్వరుడు, గౌరికి విశదపరచాడని పురాణ కథనం. దాంతో పార్వతీ దేవి కూడా ఈ వ్రతాన్ని ఆచరించి, వరలక్ష్మి కృపకు పాత్రురాలైందని చెబుతారు.

# రెవెన్యూ, సానిటరీ విభాగాలు చిత్తశుద్ధితో పని చేయాలి




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 8:** రెవెన్యూ, సానిటరీ విభాగాలు చిత్తశుద్ధితో పని చేయాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో జగిత్యాల పురపాలక సంఘ అధికారులతో అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలసి ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా మంజూరైన రోడ్లను త్వరగా పనులను పూర్తి చేయాలన్నారు. పట్టణంలో పరిశుభ్రతపైప్రత్యేక దృష్టి సారించాలని, తడి, పొడి చెత్త సేకరణపై మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ, సానిటరీ విభాగాలు చిత్తశుద్ధి పని చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వాయిదా పడిన పనులను నిరంతరం పర్యవేక్షించాలని, ఉన్నతాధికారుల అనుమతి తీసుకొని వార్డులో ఇతర ప్రదేశాల్లో మార్పు చేయాలన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ స్పందన, డిఈ ఆనంద్,మెప్మా ఏవో శ్రీనివాస్, ఏఈలు శరణ్ తేజ, అనిల్, రెవెన్యూ, ఇంజనీరింగ్, సానిటరీ,టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా వరలక్ష్మీ పూజలు




**రామ కిష్టయ్య సంగన భట్ల**

దక్షిణ కాశిగా, హరిహర క్షేత్రంగా, నవ నారసింహ క్షేత్రాలలో నొకటిగా, సర్వ దేవతామయమై, వివిధ దేవాలయాల సముదా యంతో విరాజిల్లుతున్న ధర్మపురి క్షేత్రంలో గోదావరి నది తీరాన వెలసిన ఆదిశక్తి, జగన్మాత, త్రిగుణాత్మక స్వరూపిణియైన శ్రీమహాలక్ష్మీ దేవి ఆలయంలో వర లక్ష్మీ శుక్రవారం సందర్భంగా ఉత్సవ వేడుకలు వైభవోపేతంగా, కన్నుల పండువగా జరిగాయి.

**గోదావరి స్నానాలు**

సనాతన సాంప్రదాయాల వారసత్వ నేపథ్యం కలిగిన ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురిలో నిర్వహిస్తున్న శ్రావణ మాసోత్సవాల నేపథ్యంలో, వరలక్ష్మీ శుక్రవారం సందర్భంగా అత్యధిక సంఖ్యాకులు భక్తులు, యాత్రికులు గోదావరి స్నానాలకై తండోప తండాలుగా తరలి వచ్చారు.

**వైభవంగా మహా క్షీరాభిషేకం**

దక్షిణ కాశిగా, హరిహర క్షేత్రంగా, నవనార సింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనది వాసికెక్కి, సనా తన సంప్రదాయాల వారసత్వ నేపథ్యం కలిగిన ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురిలో నిర్వహిస్తున్న శ్రావణ మాసోత్సవాల సందర్భంగా, శుక్రవారం నేపథ్యంలో, దేవస్థానం లో వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలొనరించారు. శ్రీ వెంకటేశ్వర సమయంలో మహా క్షీరాభిషేకం, మహాలక్ష్మీ హోమం తదితర సాంప్రదాయక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రధానంగా నది తీరాన గల శ్రీసంతోషిమాత ఆలయంలో, మహాలక్ష్మి మందిరంలో మహిళలు అధిక సంఖ్యలో ప్రత్యేక అమ్మవారల పూజాదులలో పాల్గొన్నారు. వాసవీ మాతకు శ్రీసూక్త ప్రత్యేక పూజాదులను నిర్వహించారు.

# 24 గంటల్లోగా హత్య కేసును చేదించిన పోలీసులు

**-నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు**
**-వివరాలు వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ రఘు చందర్**




**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఆగస్టు 8:** కాంగ్రెస్ నేత, ఫ్యాక్స్ చైర్మన్ రాజనర్సింగరావు తల్లి మేనేన్ని ప్రేమలతను హత్య చేసిన కేసులో నిందితుడు సురభి రఘునందన్ రావును పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు శుక్రవారం కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో జగిత్యాల డిఎస్పి రఘు చందధర్ విలేకరుల సమావేశం నిర్వహించి కేసు వివరాలు వెల్లడించారు. ఏడాది క్రితం మృతురాలికి నిందితుడికి మధ్య గొడవ జరగగా పెద్ద మనుషుల ఆధ్వర్యంలో పంచాయతీ నిర్వహించి నిందితునితో మృతురాలికి క్షమాపణ చెప్పించారు. అప్పటి నుండి రఘునందన్ ప్రేమలత పై కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో బుధవారం నిజామాబాద్ వెళ్లి తిరిగి రాత్రి 9 గంటలకు వచ్చిన మృతురాలు రాత్రి ఊళ్లో బస్సు దిగింది రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న సమయంలో కనిపించిన రఘునందన్ ను చూసి తిట్టడంతో అప్పటికే ఆమెపై కోపం ఉన్న రఘునందన్ కర్ర తీసుకొని ప్రేమలత తలపై బలంగా కొట్టి కింద పడిన తర్వాత బండరాయితో కొట్టి హతమార్చాడు. తర్వాత శవాన్ని ఆమె ఇంటి పక్కనే గల కుండీలో వేసి పైనుంచి కట్టెలు పడవేసి వెళ్లిపోయాడు. 24 గంటలు గడవక ముందే నిందితున్ని పట్టుకున్న పోలీసులు, నిందితుని వద్ద నుంచి హత్య సమయంలో వాడిన బట్టలు, చెప్పులు, ఒక సెల్ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్టు డిఎస్పి రఘుచందర్ తెలిపారు. ఈ సమావేశంలో మల్యాల సిఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్ఐ సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.